ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎస్పీ నరసింహ


మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

మోతె, జూన్ 18: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పనిచేయాలని ఎస్పీ నరసింహ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ డైరీ, రిజిస్టర్, నమోదవుతున్న నేరాలు, ఫిర్యాదులు, కేసుల స్థితిగతులలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు. కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. అలాగే గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలు లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు బెట్టింగులు, జూదం లాంటివి లేకుండా చూడాలని కోరారు. ప్రజలను భాగస్వామ్యం చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దన్నారు. వ్యవసాయ పనుల వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఎస్పీ వెంట మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, జూన్ 18: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయురాలు కందుకూరి అనసూర్య మనవడు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి శ్రీనయ్య, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

స్మారక స్థూపానికి శంకుస్థాపన

స్మారక స్థూపానికి శంకుస్థాపన చేస్తున్న సీపీఎం నాయకులు

పెన్‌పహాడ్, జూన్ 18: మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన మర్రిపెల్లి వెంకయ్య స్మారక స్థూపానికి బుధవారం సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లు లక్ష్మి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీకాంత్‌వర్మ, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, కృష్ణ, గోపాల రెడ్డి, రాములు, శ్రీకాంత్, రమేష్, బుచ్చిరాములు, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నగదు ప్రదానం చేస్తున్న ఎంఈవో రంగాచారి

ఆత్మకూర్.ఎస్, జూన్ 18: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి-2025లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రిటైర్డ్ ఎంఈవో కూరేళ్ల రంగాచారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కింద రూ.3వేలు గోపిచంద్, రెండో బహుమతి రూ.2వేలు ఉప్పుల స్పందన, మూడవ బహుమతి రూ.1000 బట్టిపల్లి కార్తీక్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రవణ్‌కుమార్, లక్ష్మీకాంతరెడ్డి, మల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నగేష్

అర్వపల్లి, జూన్ 18: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డాక్టర్ భూక్య నగేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉధృత నీళ్ల విరోచనాలపై మండల స్థాయి అధికారుల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఐదేండ్ల పిల్లలకు ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహీసల్దార్ శ్రీకాంత్ మండల అభివృద్ధి అధికారి గోపి, ఎంఈఓ బాలునాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్వైజర్ లలిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత పాల్గొన్నారు.

20న స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకు ఎంపిక

తిరుమలగిరి జూన్ 18: తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలు హకీంపేట్ కరీంనగర్, ఆదిలాబాద్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో శాంతయ్య సూచించారు. ఈ మేరకు ఈ నెల 20న తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు మండల స్థాయి ఎంపిక నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

బీమా చెక్కు అందజేత

నడిగూడెం, జూన్18: మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన జంపాల దేవకమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. అయితే గతంలో ఆమె ప్రధాన మంత్రి జీవన జ్యోతిబీమా యోజన కింద దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు ఆమెకు మంజూరైన రూ.2లక్షల చెక్కును బుధవారం లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ చింతల బాపూజీ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

స్థానిక ఎన్నికలపై సమావేశం

మేళ్లచెర్వు, జూన్ 18: స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో హుజూర్‌నగర్, మేళ్లచెర్వు, చింతలపాలెం, మఠంపల్లి మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేవిశెట్టి రామ్మూర్తి, నాయకులు గుజ్జుల శ్రీనివాస రెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, మల్లెల నాగిరెడ్డి, లకావత్ సైదులు పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'

తుంగతుర్తి, జూన్ 18: హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని, రాజీవ్ యువ వికాసాన్ని నిలిపివేయడం చేతకానితనానికి నిదర్శనమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు విమర్శలు చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువకులకు అందిస్తున్న సబ్సిడీ రుణాలను పేరు మార్చి రాజీవ్ యువ వికాసంగా ఎంతో గొప్పగా ప్రారంభించిందన్నారు. కానీ యువకులను ఆఫీసులు, మీ సేవల చుట్టూ తిప్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగ్గా అమలు చేయలేకపోతుందని ఆరోపించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని, రైతులు, విద్యార్థులు బుద్ధి చెబుతారన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

వెంకమ్మ

చిలుకూరు, జూన్ 18: మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ త్మనబోయిన శంకర్ తల్లి శతాధిక వృద్ధురాలు వెంకమ్మ (105) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు మొత్తం 60 మంది ఉన్నారు. వెంకమ్మ ఎలాంటి వ్యాధులు బారీన పడకుండా జీవనం సాగిందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ॥గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

PLOT FOR SALE

★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

కోదాడ ప్రభుత్వ బడికి 106 నూతన అడ్మిషన్లు

106 ఆకారంలో విద్యార్థులు

కోదాడ రూరల్, జూన్18: బాలుర ఉన్నత పాఠశాల 2025-26 విద్యా సంవత్సరానికి బుధవారం వరకు 106 అడ్మిషన్లు పూర్తి చేసిన్నట్లు ఎంఈవో ఎండీ సలీంషరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ నరసమ్మ 106 ఆకారంలో విద్యార్థులను నిలిపి సంబురాలు చేసుకున్నారు. అనంతరం పట్టణ పరిధిలోని పలు వార్డులలో ఉపాధ్యాయులు బాడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

నిరసన తెలుపుతున్న విశ్రాంత ఉద్యోగులు

కోదాడ, జూన్ 18: కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల చట్ట సవరణ బిల్లులను ఆమోదించడం బాధాకరమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావేళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల హక్కులను, ప్రయోజనాలను కాలరాసేలా చట్టాన్ని రూపొందించడం దుర్మార్గమన్నారు. పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న జిల్లా కార్యాలయంలో వినతిపత్రం అందించేందుకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ కార్యదర్శి రఘువరప్రసాద్, హనుమారెడ్డి, గడ్డం నరసయ్య, సత్తయ్య, రుక్ముద్దీన్, సాంబులు, జాన్‌షరీఫ్, చిగురుపాటి వరప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బండమీది చందుపట్లలో ఆయిల్‌పాం తోటను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చివ్వెంల, జూన్ 18: రైతులు ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం మండలంలోని బండమీది చందుపట్లలో మార్యాల వెంకట్ రెడ్డి ఆయిల్‌పాం తోటను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పంటలను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పాంను ప్రోత్సహించేందకు అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వం ఎకరానికి మొదటి నాలుగేళ్లు రూ. 4,200ల ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. ఇక మొక్కలు సబ్సిడీతో రూ. 20 కే రైతులకు అందిస్తుందని తెలిపారు. డ్రిప్ కోసం ఎస్సీ, ఎస్టీలకు 100, బీసీలకు 90; ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఉద్యానవన డివిజన్ అధికారి స్వాతి, ఉద్యానవన అధికారి మహేశ్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ దయాకర్, రైతులు పాల్గొన్నారు.

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోవాలి

దరఖాస్తు స్వీకరిస్తున్న ఏఈవో అన్వేష్

ఆత్మకూర్.ఎస్, జూన్ 18: మండల పరిధిలోని రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దివ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్త పట్టా పాస్ పుస్తకం వచ్చిన రైతులు ఆధార్‌తోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌తో క్లస్టర్‌లోని వ్యవసాయ విస్తరణ అధికారికి ఈనెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

అనంతగిరి, జూన్ 18: కొత్తగా భూ యాజమాన్య హక్కులు పొందిన రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని త్రిపురవరం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని త్రిపురవరం రైతు వేదికలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కొత్తగా నమోదు చేసుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి: డీవైఎఫ్ఐ

మోతె, జూన్ 18: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వెలుగు మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు అనేక కోచింగ్ సెంటర్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. కొంతమంది యాజమానులు డొనేషన్ పేరిట నర్సరీ నుంచి పదో తరగతి వరకు రూ. 1,50,000 వరకు వసూలు చేస్తున్నారని, ఇది తల్లిదండ్రులుపై భారం పెడుతోందని తెలిపారు.

పెరిగిన ఫీజులను నియంత్రించాలి

గరిడేపల్లి, జూన్ 18: ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని నియోజకవర్గ గిరిజనశక్తి అధ్యక్షుడు గుగులోతు అంజనాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, విద్యను వ్యాపారంగా మలిచే ప్రయత్నాలను అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

ప్రభుత్వ భూముల వివరాలను అధికారులకు వివరిస్తున్న సీపీఐ నాయకుడు ఎస్‌కె లతీఫ్

కోదాడ రూరల్, జూన్18: పట్టణ పరిధిలోని తమ్మర, కోమరబండ, శ్రీరంగాపురం ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకుడు ఎస్‌కె లతీఫ్ కోరారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని మేకల అభినవ్ ఇండోర్ స్టేడియంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో అనేక వందల సంఖ్యలో వెంచర్ల వెలిశాయని, ఇందులో కాలనీ వాసులు, భవిష్యత్ అవసరాల కోసం కేటాయించిన లేఅవుట్ ప్లాట్లకు బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ.. ప్రజలు భూ సమస్యల పరిష్కారానికి భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ.. కోర్టు పరిధిలోని భూ సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాజీద్‌అలీ, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల ఆర్భాటమే 'రైతు భరోసా'

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

మునగాల, జూన్ 18: కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆర్భాటంగా రైతులకు రైతు భరోసా డబ్బులు విడుదల చేశారని బీఆర్ఎస్ మండల నాయకుడు సుంకర అజయ్‌కుమార్ విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని ఇప్పుడు రూ.12వేలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పూర్తిగా నిధులు విడుదల చేయలేదన్నారు. అలాగే సాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్ట్ మరమ్మతులు వెంటనే చేయాలని కోరారు. మునగాల ఎల్-33, ఆర్-32 లిఫ్ట్‌ల ట్రాన్స్‌ఫార్మర్లు దొంగిలించారని, వాటికి వెంటనే మరమ్మతులు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయలు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, ఇంద్రారెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికతో సమస్యల పరిష్కారం

మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

అవగాహన ర్యాలీలో అధికారులు, సిబ్బంది

నేరేడుచర్ల, జూన్ 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికతో మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కారమవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 1వ వార్డులో తడి, పొడి చెత్త వేరుచేసే విధానం, ఎరువు తయారీ, డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని కోరారు. వాటర్ ట్యాంకుల ద్వార సరఫరా చేసే నీటికి క్లోరిన్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్, వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు ఉన్నారు.

ఇల్లు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేటటౌన్, జూన్ 18: ఇంటిని కూల్చిన దళారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రానికి చెందిన నిరుపేద మానుపాటి సోమయ్య ఉన్నతాధికారులను కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత 15ఏళ్లుగా కాల్వ వెంట గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్నానని, గతంలో కూడా అధికారులు తమ గుడిసెను తొలగించేందుకు వచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో భవనం నిర్మిస్తున్న రామకృష్ణ, ఆయన తల్లి శేషమ్మ తమ గుడిసె ఉండడంతో వారి భవనం కనిపించడం లేదని దౌర్జన్యం చేశారన్నారు. ఇందులో భాగంగానే గడ్డపారతో దాడి చేసి ఇంటి బాత్‌రూంను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అతిసార నియంత్రణపై టాస్క్‌ఫోర్స్ సమావేశం

డయోరియాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హర్షవర్ధన్

నాగారం, జూన్ 18: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఐడీసీఎఫ్ ఈ నెల 16 నుంచి 31వరకు నిర్వహించే నీళ్ల విరేచనాల నియంత్రణ కార్యక్రమంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 0-5 ఏండ్ల పిల్లల ఇంటింటికి వెళి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మారయ్య, ఎంఈవోప్రభాకర్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, హెఈ విమల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ సఫీ, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మి బాయి, నాగరాజు, నాగమ్మ, సుమలు పాల్గొన్నారు.

అతిసార వ్యాధిని నియంత్రించాలి

మఠంపల్లి, జూన్ 18: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉధృత అతిసార నియంత్రణ కార్యక్రమంపై మండల వైద్యాధికారి సుధాకర్‌నాయక్ బుధవారం టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 ఏండ్ల పిల్లలకు నీళ్ల విరేచనాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. సీజనల్ వ్యాధులు, అతిసార వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్, ఎంఈఓ వెంకటాచారి పాల్గొన్నారు.

గిడ్డంగుల్లో ధాన్యం నిల్వలతో అధిక లాభాలు

గరిడేపల్లి, జూన్ 18: గిడ్డంగుల్లో ధాన్యం నిల్వలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా ఏ.మరియాదాస్ సూచించారు. బుధవారం మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో వేర్ హౌస్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ యాక్ట్, నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్‌పై రైతులు, వ్యాపారులు, పప్పు మిల్లు యజమానులకు ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతుల బృందాన్ని నేరేడుచర్లలోని స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగులను సందర్శించి ధాన్యం నిల్వ యాజమాన్యంపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్, కిరణ్, మాధురి, సీహెచ్ నరేష్ పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు జీపీఎస్‌లు ఏర్పాటు

చిలుకూరు, జూన్18: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు ఎంపీడీవో గిరిబాబు, ఎంపీవో ముక్కపాటి నర్సింహారావు పర్యవేక్షణలో జీపీఎస్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పారదర్శకత కోసం ట్రాక్టర్లకు జీపీఎస్‌లు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సీపీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

కోదాడ, జూన్ 18: చిరు వ్యాపారులను మున్సిపాలిటీ అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బడ్జి కొట్ల దుకాణాదారుల సంఘం అధ్యక్షుడు షేక్ నయీమ్, గౌరవ అధ్యక్షుడు బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. బుధవారం మండపం ఏరియాలోని చిరు వ్యాపారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా చిరు వ్యాపారులు బడ్జి కొట్లను వేసుకొని మున్సిపాలిటీకి పన్నులు కడుతూ ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ సమావేశంలో కర్ల సుందర్‌బాబు, షేక్ దస్తగిరి, రాజా, సైదులు, సింహాచలం, రావూఫ్ సైదులు, మౌలానా, మహమ్మద్, అబ్దుల్ రహీం, కృష్ణకుమారి, రాంబాబు, హుస్సేన్‌బి, దస్తగిరి, గోపాలకృష్ణ, రాజు, నరహరి, ముస్తాఫా, ఆరీఫ్, లక్ష్మీ, పుల్లయ్య పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో ముమ్మర తనిఖీలు

తిరుమలగిరి జూన్ 18: మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తుంగతుర్తి ఏడీఏ రమేష్ బాబు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎరువులతో ఇతర ఏ ఎరువులు లింకు పెట్టరాదని అన్నారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు, ఫర్టిలైజర్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

కొనుగోలులో అక్రమాలపై విచారణ చేపట్టాలి

ఆత్మకూర్.ఎస్, జూన్ 18: మండల పరిధిలోని ఇస్థాలాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని రైతులు ఐకేపీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుధవారం పలువురు రైతులు మాట్లాడారు. కాంటాల్లో అధికంగా ధాన్యాన్ని తూకం వేయడం, ధాన్యం లేకున్నా కొంతమంది రైతుల పేర్లు రాసి వారి పేర్ల మీదుగా బిల్లులు రావడం వంటి అవకతవకలు ఎన్నో జరిగాయని ఆరోపించారు. గ్రామానికి చెందిన గడ్డం విద్యాసాగర్‌రెడ్డి ధాన్యం అమ్మకపోయినా 15బస్తాల ధాన్యం అ